

ప్రపంచమంతా నీకు వ్యతిరేకంగా ఉన్నా.. ఓడినప్పుడు నేనున్నానులే!!! అని వెంట ఉండి ధైర్యం చెప్పే వ్యక్తి.. గెలిచినప్పుడు ఆనందంగా పదిమందికి చెప్పుకునే వ్యక్తి.. నాన్న ఒక్కరే..

మిత్రులకు, పాత్రికేయులకు, శ్రేయోభిలాషులకు **అక్షరం**

**హ్యాపీ ఫాదర్స్ డే శుభాకాంక్షలు**


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

ఆదివారం 16, జూన్ 2024 పేజీలు : 4




# సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

- సైబర్ నేరగాళ్లు పంపిస్తున్న లింకులు, మెసేజ్‌లకు స్పందించ వద్దు..
- పోలీస్ కమిషనర్ సునీల్‌దత్

2లో..

ఎస్బీఐ యూనో అప్లికేషన్స్ ఉపయోగిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు పంపిస్తున్న లింకులు, మెసేజ్ లను స్పందించి మోస పోవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏ బ్యాంక్ అయినా అప్ డేట్ కోసం వివరాలు అడగవని, మోసపూరిత మెసేజీలలో వచ్చిన లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాగాళ్లు డాటాలో ఉన్న ఫోన్ నంబర్ల అధారంగా మీ అకౌంట్‌లో రివార్డ్ నగదు జామ అవుతుందని, మీ కేవైసీ అప్‌డేట్ కాలేదని.. , మీ ఎస్బీఐ యోనో అకౌంట్ బ్లాక్ అయిందని, అన్ బ్లాక్ కోసం పాన్ కార్డ్ నంబర్ లింకులో నమోదు చేస్తే అప్ డేట్ అవుతుందని మెసేజ్ పంపిస్తూ మోసం చేస్తున్నారని తెలిపారు. మెసేజ్ లకు స్పందించి లింక్ ఓపెన్ చేసిన బాధితుల యూజర్ ఐడీ, పాస్ వర్డ్ ఎంటర్ చేసున అనంతరం వచ్చిన ఓటీపీ ఎంటర్ చేయడంతో 60 శాతం అప్ డేట్ అయిందని తర్వాత పాన్ నంబర్ ఎంటర్ చేయగా 70 శాతం అని చూపిస్తుందని,ఆ తర్వాత మళ్ళీ ఓటిపి రావడంతో ఓటీపీ ఎంటర్ చేయడంతో 90 శాతం చూపించి కొద్దిసేపటి తర్వాత 100 శాతం అప్ డేట్ అయినట్టుగా చూపిస్తుందని తెలిపారు.

- ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్)

## వీరన్న భూములను పరిరక్షించాలి

- దేవుని భూములపై సమగ్ర సర్వే చేపట్టాలి
- ఆక్రమించుకున్న భూములను దేవాలయానికి అప్పగించాలి
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

2లో..





## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా సందీప్ కుమార్ ఝా నియామకం



2లో..

## బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి

**ఎమ్మెల్యే వాకిటి సునీతలక్ష్మారెడ్డి**



2లో..

మెదక్ బ్యూరో శివ్వంపేట , ( అక్షరం న్యూస్) : శివ్వంపేట మండలంలోని చెన్నాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం అందజేశారు. చిన్నారులకు అక్షరభ్యాసం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో అన్ని రకాల వసతులు, మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తున్నదని, క్వాలిఫైడ్ టీచర్లతో విద్యా భోదన చేపట్టడం జరుగుతుందని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవడం కోసం పిల్లలందరిని తప్పకుండ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఆమె సూచించారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

- ఇకపై ప్రతి నెల జాబ్ మేళా ఏర్పాటు చేస్తాం జిల్లా ఉపాధి కల్పనాధికారిణి: విజేత వేల్పుల

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్: జిల్లా ఉపాధి కల్పనాధికారిణి భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది. తక్కువ సమయంలో అభ్యర్థులు హాజరు కావడం ,ఎక్కువ మంది

మిగతా2 లో..

## కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బదిలీ



2లో..

# "మత రాజకీయాలను తిరస్కరించిన దేశ ప్రజలు"

**- సిపిఐ జిల్లా కార్యదర్శి :ఎస్.కె. సాబీర్ పాషా**

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /జూన్.15/ అక్షరం న్యూస్:** ప్రజలచేత ఎన్నోకబడిన పాలకులు దేశాన్ని నవ్వుల పాలు చేస్తున్నారని, వారి కనుసన్నల్లో పెట్టుబడి దారులు పెరిగిపోయి పెత్తనం మొదలు పెట్టారని ప్రొ.యుగల్ రాయలు అన్నారు. నరాటి ప్రసాద్, మున్నా లక్ష్మీ కుమారి ప్రిన్సిపల్గా వ్యవహరించగా, జరుగుతున్న సిపిఐ జిల్లాస్థాయి శిక్షణ తరగతుల్లో భాగంగా చివరి రోజు ఆయన నూతన ఆర్థిక విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల విధ్వంసం అనే అంశంపై మాట్లాడారు. దేశంలో వ్యవస్థ గాడితప్పుతోందని, పేదలు ఇంకా పేదలుగా, సంపన్నలు మరింత సంపన్నులుగా మారుతున్నారని ,సంపద కొందరి చేతుల్లోనే ఉందని, దాని ఫలాలు వారికి మాత్రమే దక్కుతున్నాయని ,యువతకు ఉద్యోగ అవకాశాలు లేక జీవన ప్రమాణాలు దిగజారిపోతున్నాయని, పెద్దపెద్ద చదువులు చదువుకున్న వారు సైతం కొద్దిపాటి జీతాల కోసం కొలుపులు చేస్తూ కాలం వెల్లదీస్తున్నారని, మత, కుల ఆధారంగా పాలుకులు పావులు కదుపుతున్నారని, బడుగులు, బలహీలు బ్రతికే పరిస్థితి లేదన్నారు.



పేదల నుండి ముక్కు పిండి వసూళ్లు చేస్తూ, అయిన వారికి కోటాను కోట్ల రుణ మాఫీలు చేస్తున్నారని ప్రజాధనాన్ని ధారాదత్తం చేస్తున్నారని మండి పడ్డారు.

**ప్రజా సమస్యలు ముందుకు తెస్తాం.**
**,పరిష్కరించకుంటే ప్రశ్నించక మానం**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా**

దేశం భవిష్యత్కు కమ్యూనిస్టుల అవసరం ఉందని మేధావులు ఒప్పుకుంటున్నారని, కమ్యూనిస్టులు దేశంలో బలపడితేనే ప్రజలకు సమన్యాయం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. మతం పేరిట రాజకీయాలు సరైనవి కావని దేశ ప్రజలు చెప్పకనే చెప్పారని, దేశంలో బిజేపికి 400 లకు పైగా సీట్లు వస్తాయని భావించినప్పటికీ చతికల పడ్డారని, మతాధరంగా చేసే రాజకీయాలు తాత్కాలికమే అని అన్నారు. గత పాలకుల వైఫల్యంతో అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నాయని, వాటిని ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తామని, సమస్యలు పరిష్కరించకుంటే ప్రశ్నించక మానమన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, రాష్ట్రసమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి బ్రహ్మం, సరెడ్డి పుల్లారెడ్డి, ఎసి సలీం, చంద్రగిరి శ్రీనివాసరావు, కమటం వెంకటేశ్వరరావు, చలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్రకుమార్, దేవరకొండ శంకర్, మండల, పట్టణ కార్యదర్శులు వీశంశెట్టి పూర్ణచంద్రరావు, అడుమిల్లి సాయిబాబా, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, భుక్యా ధస్రు, డి సుధాకర్, పద్మానాభరాజు, గుగులోత్ రామచందర్, బంధం నాగయ్య, బొర్రా కేశవులు, జి. రామకృష్ణ, ఉయికే నారాయణ, ఎండి యూసఫ్, పి సతీష్, ధర్మ, వాగబోయిన రమేష్, అనంతనేని సురేష్, మువ్వ వెంకటేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

(మొదటి పేజీ తరువాయి)

100 శాతం అప్ డేట్ చూపగానే విడతల వారీగా బాధితుని అకౌంట్ నుంచి నగదు కట్ అయినట్టుగా మెసేజ్ వస్తుందని తెలిపారు. దింతో డబ్బులు పోయినట్లు తేరుకుంటున్న బాధితులు తాము మోసపోయామని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. సైబర్‌నేరగాళ్లు ఎదో ఆశ చూపి వల వేస్తుంటారని, గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్‌లో మాట్లాడి.. ఏదైనా స్కీమ్ గురించి చెబితే అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా సైబర్‌నేరగాళ్ల చేతిలో పడి మోసపోతే.. వెంటనే సైబర్‌క్రైమ్ టోల్‌ఫ్రీ నంబర్ 1930 ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే నగదును రికవరీ చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా సందీప్ కుమార్ ఝా నియామకం

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 15 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా ను నియమిస్తూ రాష్ట్ర సీఎస్ శాంతి కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా బాధ్యతలు చేపట్టనున్నారు. గతంలో ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా కలెక్టర్ గా పనిచేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అనురాగ జయంతి ను కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా బదిలీ చేశారు.

## కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బదిలీ నూతన కలెక్టర్ గా ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 15/అక్షరం న్యూస్:** కామారెడ్డి జిల్లా కలెక్టర్ జి తేష్ వి పాటిల్ బదిలీ అయ్యారు ఈ మేర కు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది తాజాగా ప్రభుత్వం చేపట్టిన బది లీల ప్రక్రియలో భాగంగా ఆయనకు భద్రాద్రి కొత్తగూడెంకు బదిలీ చేశారుఆయన స్థానం లో నిర్మల్ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహి స్తున్న ఆశిష్ సాంగ్వన్ కామారెడ్డి జిల్లా నూ తన కలెక్టర్ గా నియామకం అయ్యారు

## బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎంఈఓ బుచ్చనాయక్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లాలోనే 17 మంది విద్యార్థులు 10 జీపీఎ సాధించడం జరిగినదని, అందులో మొత్తం ఆడపిల్లలేనని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. చదవులో ఆడపిల్లలే ముందుంటారని ఆడపిల్లలను కనీసం డిగ్రీ వరకన్నా చదివించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్ లాయక్, ప్రత్యేకధికారి యాదయ్య, ఎంఈఓ బుచ్చ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, తాజామాజీ సర్పంచులు గొల్ల చంద్రకళ శ్రీశైలం, గైనిబైటి శ్రీనివాస్ గౌడ్, అశోక్ రెడ్డి, ఉపసర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు పంచమి రేణుకుమార్, కాంప్లెక్స్ ఎచ్ఎం ఇందుమతి, ప్రధానోపాధ్యాయులు లావణ్య, యుద్ధంరెడ్డి, బోల్ల ఆంజనేయులు, రాంచంద్రం గౌడ్, ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, గూడూరు యాదగౌడ్,మర్రి మహేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శోభారాణి, సీసీ సరిత, ఆశవర్కర్ రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగాలు పొందడం సంతోషం గా ఉందని, జిల్లా ఉపాధి కల్పనాధికారిణి విజేత వేల్పుల ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ సందర్భం గా చాలా విరామ తర్వాత జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందని, అయినప్పటికీ అభ్యర్థులు చాలా మంది పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోషం గా ఉందని, ఇకపై ప్రతి నెల జాబ్ మేళా ఏర్పాటు చేసి అందరికీ ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తామని, తక్కువ సమయంలో జాబ్ మేళా ను ఏర్పాటు చేసినా , విశేషం గా వార్తను ప్రచురించిన పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ జాబ్ మేళాలో అపోలో ఫార్మసీ, సాయి అంజనా మోటార్స్ కంపెనీ లు పాల్గొన్నాయి .మొత్తం (220) మంది అభ్యర్థులు పాల్గొనగా వారిలో (102) మంది అభ్యర్థులు సెలెక్ట్ అయ్యారని, వారిలో (92) మంది అపోలో ఫార్మసీ కి , (10) మంది సాయి అంజనా మోటార్స్ కి సెలెక్ట్ అయ్యారని , సెలెక్ట్ అయిన వారికి వెంటనే నియామక పత్రాలు అందించామన్నారు.

## వీరన్న భూములను పరిరక్షించాలి

**హనుమకొండ/భీమదేవరపల్లి/(అక్షరం న్యూస్):** కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయానికి చెందిన భూములను పరిరక్షించాలని, ఆలయ భూములపై సమగ్ర సర్వే చేపట్టాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయానికి చెందిన భూములను పరిశీలించి, ఆలయ అర్చకులను, సిబ్బందిని దేవాలయ భూములకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆలయానికి రికార్డుల పరంగా 26 ఎకరాల భూమి ఉంటే, అందులో 20 ఎకరాలు మాత్రమే పట్టా ఉందని ఆలయ సిబ్బంది చాడ వెంకటరెడ్డికి వివరించారు. అందులోని కొంత భూమిలో హరిత హోటల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసినట్లు చెప్పారు. ప్రస్తుతానికి 22 ఎకరాల 39 గుంటల భూమి ఉందన్నారు. ఆలయ భూములకు సంబంధించి సమగ్ర భూ సర్వే చేపట్టాలని చాడ వెంకటరెడ్డి అధికారులకు సూచించారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వీరన్న భూముల పరిరక్షణ కోసం అఖిలపక్ష సమావేశం నిర్వహించి పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. వీరభద్ర స్వామికి ఉండవలసిన భూమి ఏమాత్రం కబ్జాకు గురైన సహించేది లేదని మండిపడ్డారు. వీరన్న భూములను ఆక్రమించిన వ్యక్తులు తిరిగి దేవాలయానికి ఆ భూములు అప్పగించాలని హెచ్చరించారు. దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవదాయ శాఖ కమిషనర్ ల దృష్టికి తీసుకువెళ్తానని, దేవుని భూముల సమగ్ర సర్వే కొరకు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు, విజయ సారథి, ఆదరి శ్రీనివాస్, కార్య లక్ష్మణ్, కొట్టేపాక రవి, ఆదరి రమేష్, రావుల తిరుపతి, బాలరాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

పరంగా 26 ఎకరాల భూమి ఉంటే, అందులో 20 ఎకరాలు మాత్రమే పట్టా ఉందని ఆలయ సిబ్బంది చాడ వెంకటరెడ్డికి వివరించారు. అందులోని కొంత భూమిలో హరిత హోటల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసినట్లు చెప్పారు. ప్రస్తుతానికి 22 ఎకరాల 39 గుంటల భూమి ఉందన్నారు. ఆలయ భూములకు సంబంధించి సమగ్ర భూ సర్వే చేపట్టాలని చాడ వెంకటరెడ్డి అధికారులకు సూచించారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వీరన్న భూముల పరిరక్షణ కోసం అఖిలపక్ష సమావేశం నిర్వహించి పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. వీరభద్ర స్వామికి ఉండవలసిన భూమి ఏమాత్రం కబ్జాకు గురైన సహించేది లేదని మండిపడ్డారు. వీరన్న భూములను ఆక్రమించిన వ్యక్తులు తిరిగి దేవాలయానికి ఆ భూములు అప్పగించాలని హెచ్చరించారు. దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవదాయ శాఖ కమిషనర్ ల దృష్టికి తీసుకువెళ్తానని, దేవుని భూముల సమగ్ర సర్వే కొరకు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు, విజయ సారథి, ఆదరి శ్రీనివాస్, కార్య లక్ష్మణ్, కొట్టేపాక రవి, ఆదరి రమేష్, రావుల తిరుపతి, బాలరాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన మొట్టయి పల్లి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -15(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ మండలం మొట్టయి పల్లి గ్రామంలో శనివారం పోచమ్మ పండగ ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అన్ని కులాల వారు సమయానుకూలంగా మే లేదా జూన్ నెలలోనే పోచమ్మ పండగ నిర్వహిస్తారు. యాసంగి వరి పంట కోయగానే వచ్చిన కొత్త ధాన్యాన్ని పట్టించి అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు తీశారు.గ్రామాల్లో ప్రతీ ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయల్దేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలు, ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని బోనాల నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమం లో ముస్తాబాద్ మండల సెస్ డైరెక్టర్ సంధుపట్ల అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచమ్మలను కొలిస్తే పాడి పంటలు చల్లగా ఉంటాయని ప్రగాఢ విశ్వాసం అని, యాసంగి పంటలు కోయగానే కొత్త ధాన్యంతో గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆచారంగా వస్తుందని సెస్ డైరెక్టర్ సందు పట్ల అంజిరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో అన్ని కులసంఘాల పెద్దలు, మహిళా లు యువకులు పాల్గొన్నారు.

## వీరన్న భూములను పరిరక్షించాలి

**హనుమకొండ/భీమదేవరపల్లి/(అక్షరం న్యూస్):** కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయానికి చెందిన భూములను పరిరక్షించాలని, ఆలయ భూములపై సమగ్ర సర్వే చేపట్టాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయానికి చెందిన భూములను పరిశీలించి, ఆలయ అర్చకులను, సిబ్బందిని దేవాలయ భూములకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆలయానికి రికార్డుల

## గంగారం కొత్త గూడ మండలాల్లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పర్యటన ఆకస్మిక తనిఖీలు....



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూన్ 15(అక్షరం న్యూస్) :** గంగారం మండలం లోని శనివారం జిల్లాలోని ఏజెన్సీ మండలాలైనా గంగారం కొత్త గూడ మండలాలలోని పిహెచ్సి ఎంపీపీ ఎస్ స్పోర్ట్స్ స్కూల్ తాసిల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మండలాలలోని వివిధ రికార్డులను సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమయపాలన పాటించి విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు అంకిత భావంతో పనిచేస్తూ మెరుగైన వైద్యం, మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు.తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, రికార్డులు పరిశీ లించారు. కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు మెరుగైన సేవలందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇతరత్రా భూసమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు ఈకార్యక్రమంలో వైద్యాధికారులు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రిజర్వేషన్ల అంశం ఆర్థికం కాదు... సామాజికం..

**- జమాతే ఇస్లామి హింద్ కేంద్ర సభ్యురాలు డా.అయేషా సుల్తానా**



**ఖమ్మం జిల్లా /సిటీ/జూన్.15 /అక్షరం న్యూస్:** రిజర్వేషన్ల అంశం ఆర్థికం కాదు... సామాజికమని జమాతే ఇస్లామి హింద్ కేంద్ర సభ్యురాలు మరియు రేడియన్స్ అసిస్టెంట్ ఎడిటర్ డాక్టర్ అయేషా సుల్తాన స్పష్టం చేశారు. రిజర్వేషన్ల చరిత్ర, నేపథ్యం, అమలు నేడు రిజర్వేషన్లు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్ళు అంశంపై సదస్సును పెవిలియన్ గ్రౌండ్ ఎదురుగా గల ఐ.ఎం.ఏ హాల్ నందు ఎస్సి, ఎస్టీ, బిసి మైనార్టీల ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కన్వీనర్లు భద్రూనాయక్, షేక్ నజీమా, భూక్యా ఉపేంద్రమ్మ, జంగిపల్లి రవి, చిట్యాల శ్వేత, యం. ఝాన్సీ యాక లక్ష్మీ మీగడ రామారావు, జి.వీరన్న నాయక్, జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ అయేషా సుల్తాన మాట్లాడుతూ రిజర్వేషన్లు తీసుకొనని వర్గాలు అంటే ద్వేషం ప్రబలి రిజర్వేషన్లు రద్దు కోసం డిమాండ్ చేసే కుట్రను కొన్ని దశాబ్దాల నుంచే దేశంలో అగ్రవర్ణాలు, అగ్రవర్ణాల చేతుల్లోని పార్టీలు అమలు చేస్తూ వస్తున్నాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు రిజర్వేషన్లు ప్రకటించిన విధంగా , అమలు చేస్తున్న చందంగా వారి జనాభా దామాషా ప్రకారం అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలలో తగిన సీట్లు కేటాయించాలని, ప్రస్తుతం గిరిజన (లంబాడీ) రిజర్వేషన్లపై అలుముకుంటున్న నీలినీడలపై స్పష్టత, పారదర్శకత రావాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఈ చారిత్రక పరిస్థితుల నేపథ్యంలో ఎస్సి, ఎస్టీ, బిసి , మైనార్టీలు సంఘటితం కావాలని, రిజర్వేషన్ల పరిరక్షణ, పెంపుదల, ఎవరి జనాభా ఎంతో అంతేశాతం రిజర్వేషన్లు పంపిణీ కావాలని, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికత మన ఎజెండాగా సాగాలని, అలాగే త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్సి,ఎస్టీ ల వలే బిసి లకు సముచిత, సమంజసమైన తరహాలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా స్వతంత్ర సమరయోధులు కుషాల్ కొన్వర్ వర్ధంతి



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 15 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామం లో గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య అధ్వర్వంలో భారత స్వతంత్ర సమరయోధులు కుషాల్ కొన్వర్ వర్ధంతి నీ ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ మాట్లాడుతు భారత స్వతంత్ర ఉద్యమం లో ఎన్నో ఉద్యమాలు చేసి జైలు జీవితం గడిపిన గొప్ప మహానుభావులు క్విట్ ఇండియా ఉద్యమం లో ఉరి శిక్ష తో వీర మరణం పొందిన గొప్ప మహానుభావులు ఉప్పు సత్య గ్రహం ఉద్యమం లో పాల్గొన్నారు అని లావణ్య అన్నారు.

## శ్రీ సీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో బడి పిల్లకు బ్యాగుల పంపిణీ



**జ్యోతి నగర్ జూన్15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం ఎన్టీపీసీ ఏరియాలోని శ్రీసీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం నిరుపేద బడి పిల్లలకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు. అవుల యశ్వంత్ జ్ఞాపకార్థం రామగుండం లోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సుభద్ర, 6వ తరగతి చదువుతున్న స్వాతి, ఇంటర్ చదువుతున్న పూనమ్ కు స్కూల్ స్కూల్ బ్యాగులను సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ, సభ్యులు కంది సుజాత, మేడగొని స్వప్న అందజేశారు. ఈ సందర్భంగా గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ... నిరుపేద విద్యార్థులకు చదువుకు ఆటంకం కలగకుండా ఉండేందుకు, వారికి అవసరమైన స్కూల్ బ్యాగులను పంపిణి చేసినట్లు తెలిపారు. నిరుపేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పిల్లలు బాగా చదువుకోవాలని సూచించారు.

## బాలికను అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలి..

**- ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారి వివరాలు పోలీసులు సేకరించాలిసమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**



**జ్యోతి నగర్, జూన్ 15:** పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి వద్ద రైస్ మిల్ లో గురువారం రాత్రి బాలిక పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లులలో తక్కువ వేతనాలకు ఇతర రాష్ట్రాల్లో ఉండే కార్మికులను తీసుకొచ్చి పనిచేయించుకుంటున్నారని, వారు నేరచరిత్ర ఉన్నవారా మంచివారా అనే విషయం తనిఖీ చేసే నాధుడి లేకపోయాడని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ఇటుక బట్టీలకు రైస్ మిల్క్ మేస్త్రీ పనులకు తీసుకొస్తున్న వారిపై పోలీస్ శాఖ నిఘా వేయాలని కోరారు. ఎవరు బయట నుంచి వచ్చిన ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో వారి పేర్లు నమోదు చేసుకుని వారి సమగ్ర వివరాలు సేకరించాలని కోరారు. ఇలాంటి నేర ప్రవృత్తి గల వారిని కనిపెట్టి శిక్షించాలని వారిని సొంత రాష్ట్రాలకు పంపించాలని నగేష్ విజ్ఞప్తి చేశారు. తక్కువ ధరకు వస్తున్నారని తీసుకొస్తున్న ఇతర రాష్ట్రాల వారిలో వారి పూర్తి వివరాలు గుణగణాలు నమోదు చేసుకోవాల్సిన బాధ్యత ఆయా గ్రామ పంచాయతీలపై ఉందన్నారు. మేస్త్రీలు రైస్మిల్ యజమానులు ఇటుక బట్టీల యజమానులు వారి పూర్తి వివరాలు ఫోటోలతో సహా పోలీస్ స్టేషన్లో రెవెన్యూ ఆఫీసుల్లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు ముడిమడుగుల సురేష్, కమ్మ గిరి శ్రీకాంత్, దుర్గం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్‌లో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులతో కళకళలాడాలి

**- బీజేపీ ఇంచార్జి కందుల సంధ్యారాణి**



**జ్యోతి నగర్ జూన్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** కేజీబీవీ కుందనపల్లి పాఠశాలను బీజేపీ ఇంచార్జ్ పాలకుర్తి జెడ్పిటిసి కందుల సంధ్యారాణి శనివారం సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల హెచ్ఎం లను సన్మానించే కార్యక్రమంలో భాగంగా వంద శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ ఉదయ శ్రీ ని శాలువా తో సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. పాఠశాల విద్యార్థుల సంఖ్య, సమస్యలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ వందశాతం ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులు చేసిన కృషిని అభినందించారు. ఇదే స్ఫూర్తి తో వచ్చే సంవత్సరం కూడా అద్భుత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తద్వారా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తల్లితండ్రుల్లో ప్రభుత్వ పాఠశాల లపై నమ్మకం కలిగి భవిష్యత్ లో విద్యార్థుల సంఖ్య తో ప్రభుత్వ పాఠశాలలు కూడా కళకళలాడుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు సిద్ధ లింగన్న, బూడిద హర్ష సిలివేరు కుమార్, శ్రీకాంత్, మహేష్, అశోక్, ఉపాధ్యాయులు రేణుక, శకుంతల, లలిత, స్వప్న, సుజాత, శ్రీవాణి, చంద్రకళ, వనిత, మనీశ్వరి, వనిత, కళ్యాణి, కవిత, సరిత, అరుణజ్యోతి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# అనాదాశ్రమంలో పిల్లలకు లాప్టాప్, స్కూల్ బ్యాగ్ లు, టేబుల్ ఫ్యాన్‌లు అందజేత




**జ్యోతి నగర్ జూన్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి జన్మదినాన్ని పునస్కరించుకొని రామగుండం లోని తబితా అనాధాశ్రమం లో శనివారం పిల్లలతో కలిసి రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి పుట్టినరోజు.వేడుకలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు ఉన్నత చదువులకు అవసరానికి కావాల్సిన లాప్టాప్ ను, స్కూల్ పిల్లలకు స్కూల్ బ్యాగులు, ఆశ్రమానికి అవసరమైన టేబుల్ ఫ్యాన్లు, బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేశారు. జన్మదిన వేడుకలు జరిపి పిల్లలకు సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ కిషన్ రెడ్డి కి పార్టీలో ఎంతో నిబద్ధతగా కిందిస్థాయి నుంచి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారు. వారి విధి విధానాలు ప్రతి బిజెపి కార్యకర్తకు స్ఫూర్తి. వారు ఇంకా ఉన్నత స్థాయిలో ఉండి గొప్ప కీర్తిని సంపాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు కందుల పోషం తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో చంద్రపాల్‌కు సత్కారం




**జ్యోతి నగర్ జూన్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** ఒక కళాకారుడు వేయి మంది సృజనశీలురతో సమానమని అలాంటి వారిలో చంద్రపాల్ ప్రథముడని పలువురు ప్రశంసించారు. ఇటీవల సింగరేణిలో ఉద్యోగ విరమణ పొందిన కార్మిక క్రీడా, కళాకారుడు చంద్రపాల్ దంపతులను గోదావరి కళా సంఘాల సమాఖ్య బాధ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. శనివారం స్థానిక చౌరస్తా సమీపంలోని సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు కనకం రమణయ్య మాట్లాడుతూ చంద్రపాల్ తో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నాడు. కోల్ ఇండియా సాంస్కృతిక పోటీలలో హాస్యాభినయ విభాగంలో ఉత్తరాది వారితో పోటీపడి పతకం సాధించడం కోసం చంద్రపాల్ పట్టుదలతో హిందీ భాషపై పట్టు సాధించి కోల్ ఇండియా సాంస్కృతిక పోటీలలో రెండు మార్లు సింగరేణికి పతకాలు సాధించడం గర్వకారణమన్నారు. కళాకారుడిగానేకాక క్రీడాకారుడిగా కోలిండియా స్థాయి హాకీ, లాన్ టెన్నిస్ పోటీలలోకూడా పాల్గొని పతకాలు సాధించడం తమందరికి గర్వకారణమని కొనియాడారు. సమాజంపట్ల బాధ్యతకలిగిన వ్యక్తిగా సమాజాన్ని చైతన్య పరిచే పలు సందేశాత్మక లఘు చిత్రాలు నిర్మించి, సింగరేణి సి,ఎం.డి చేతులమీదుగా బహుమతులు పొంది కళాకారులకు ఆదర్శంగా నిలిచాడని అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళా సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మాదరి వాసుతో పాటు అభినయ, లక్ష్మీ నరసింహ, దుర్గమిత్ర, బాలాజీ, కృషి, స్నేహ కల్చరల్ ఆర్ట్స్, సంతోషి ఫైన్ ఆర్ట్స్, శ్రీరామ, శిల్పి, నృత్యఖని, రామ భక్త హనుమాన్, గంగా కళామండలి, బిట్ బిట్ డాన్స్, సర్వేశ్ డాన్స్ అకాడమీ, విజయదుర్గ కోలాట బృందం, పెద్దపల్లి జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ తదితర కళాసంస్థల కళాకారులు చంద్రపాల్ దంపతులను ఘనంగా సన్మానించారు.

# బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలి

**- కోడిపుంజుల జ్యోతి పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు**




**జ్యోతి నగర్ జూన్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ లో రైస్ మిల్లుల ప్రాంతంలో ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడి హత్య చేయడం అమానుషమైన సంఘటన నిరసిస్తూ పిఓడబ్ల్యూ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో శనివారం ఎన్టిపిసి లో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేకచోట్ల మహిళలపై చిన్నారులపై వృద్ధులపై అనేక సంఘటనలు జరిగినప్పటికీ ప్రభుత్వాలు సరియైన చర్యలు చేపట్టకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు పెరుగుతున్నాయన్నారు. నిన్న సుల్తానాబాద్ లో ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి హత్య చేయడాన్ని ప్రగతిల శీల మహిళా సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. నిందితుని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ ప్రాంతంలో రైస్ మిల్లులో కానీ ఇటుక బట్టీల్లో ఉన్నటువంటి మహిళలకు ఎలాంటి రక్షణ భద్రత లేదన్నారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాల నుండి అనేక మంది మహిళలు వస్తున్నారని ఆయా యాజమాన్యాల చేతుల్లో కూడా అనేకమంది మహిళలు అత్యాచారాలకు, హత్యలకు గురయ్యారని గుర్తు చేశారు. ఉపాధి కోసం వచ్చినటువంటి మహిళలకు భద్రత కల్పించాల్సిన యాజమాన్యాలు చేతులు దులుపుకుంటున్నారన్నారు. ఈ లాంటి సంఘటనలు జరిగినప్పుడు ఆయా యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని బాలిక అత్యాచారం హత్య చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాల్లు టి. లక్ష్మి, ఎస్. రాయమల్లమ్మ , మహేశ్వరి, కమల, సరోజినీ, ఐఎఫ్టీయు నాయకులు బుచ్చన్న, రాయమల్లు, ఆనంద్, రవి, కె. మహెందర్, తిరుపతి, లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ధమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు

**అక్షరంన్యూస్, ధమ్మాయిగూడ :** దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అనుమతులు లేకుండా ఆక్రమంగా వెలుస్తున్న బహుళ అంతస్థులు. నిమ్మకు నీరేత్తనట్లు వ్యవహారిస్తున్న మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో ఆక్రమ నిర్మాణలు ఒకటి కాదు రెండు కాదు పదుల సంఖ్యలో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నా, అధికారులు చర్యలు చేపట్టకపోవడంలో ఆంతర్యమేమిటి అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చాస్తున్నారు. 9వ వార్డు వాయు శక్తి నగర్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతుంటే, అటు 10 వ వార్డు సిద్ధార్థ నగర్ కాలనీ, ఎస్ ఆర్ ఎంక్లేవ్ లో అంతకుమించి మున్సిపల్ నుండి అనుమతులు పొందకుండా యాదేచ్ఛగా బహుళ అంతస్తుల నిర్మాణాలు కొనసాగుతూ ఉంటే పట్టించుకున్న నాధుడే కరువాయే అనే రీతిలో దమ్మాయిగూడ మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు చోద్యం చూస్తున్నట్టుగా ఉంది. వార్డులలో అభివృద్ధి చేయాలని ప్రజలు అధికారులను అడిగిన సందర్భంలో, మున్సిపల్ లో నిధులు లేవని తిరస్కరిస్తూ ఉంటారు మన అధికారులు. బహుళ అంతస్తుల నిర్మాణాల కు అనుమతులు తీసుకుంటే వాటి ద్వారా వచ్చే నిధులతో ఎంతో కొంత వార్డులలో అభివృద్ధి చేయొచ్చు, కానీ మన అధికారులు మరియు స్థానిక నాయకుల వల్ల మున్సిపాలిటీ ఆధాయానికి భారీగా గండి కొడుతున్నా పట్టించుకున్న నాధుడే లేడు. ఇంత జరుగుతున్నా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో దానికి గల కారణాలు కూడా అధికారులలె తెలపాలి. ఆదికారుల అలసత్వమా లేక ఇంకేమైనా కారణాలు ఉన్నాయా అనే గుసగుసలు బాగానే వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.






# ఘనంగా ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం

**హన్మకొండ జిల్లా /బాలసముద్రం /అక్షరం న్యూస్** :ప్రపంచం వయోవృద్ధుల నివారణ కార్యక్రమం ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ఆక్ట్ 2007 మరియు రూల్స్ 2011 గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం అని వయోవృద్ధులకు వరం ట్రిబ్యునల్ బెంచ్ అని వయో వృద్ధులకు ఏ సమస్యలు లేదా వేధింపులకు గురైనా ట్రిబ్యునల్ బెంచ్ ని సంప్రదించి, ఫిర్యాదు చేయాలని అన్నారు, వృద్ధాప్యము ఎవరికి శాపంగా మారకూడదని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, వయోవృద్ధుల పోషణ, రక్షణ చట్టం లో మరిన్ని మార్పులు చేర్పులు రావాలని గ్రామ స్తాయిలో ఈ చట్టం గురించి మరింత ప్రచారం ప్రభుత్వం ,స్వచ్ఛంధ సంస్థలు నిర్వహించాలని అన్నారు, వయోవృద్ధులకు అన్ని హక్కులూ ఉంటాయని, వారి హక్కులకు భంగం కలిగిస్తే శిక్షార్హులవుతారని అన్నారు, తల్లిదండ్రుల బాద్యత కచ్చితంగా పిల్లలదేనని వారిని భారంగా భావించకూడదని అన్నారు తల్లిదండ్రులను ఇబ్బంది పెడితే సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ బెంచ్ లో ఫిర్యాదు చెసి సమస్యలు పరిష్కారించుకోవాలని, ఏదైనా ఇబ్బంది కలిగితే తనని సంప్రదించవచ్చని 9177362072 కి కాల్ చేయవచ్చునని సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి తెలుపమన్నారు.




## బోర్ పనులు ప్రారంభించిన ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి



**వరంగల్ జిల్లా /సంగెం మండలం /అక్షరం న్యూస్** :సంగెం మండలంలో గల రామచంద్రాపురం గ్రామంలో బోర్, పైప్ లైన్ పనులను ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి,ఎంపీటీసీ రజిత రాజు తో కలిసి ప్రారంభించినారు.ఈ సందర్భంగా ఎంపీపీ కళావతి మాట్లాడుతూ రామచంద్రపురం గ్రామంలో మంచినీటి పనుల కొరకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సడిఎఫ్ నిధులు 4 లక్షలు మంజూరీ చేయించినారు.అట్టి నిధులతో గ్రామంలో బోర్ వేసి పైప్ లైన్ పనులనుచేయించడం జరుగుతుంది అని అన్నారు.ఎమ్మెల్యే సంగం మండలంలోని అన్ని గ్రామాలలో మంచినీటి కొరత లేకుండా ప్రత్తేక చర్యలు తీసుకుంటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చొల్లేటి మాధవరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,జనగాం రమేష్ కాంగ్రెస్ అధికార ప్రతినిది,అంజన్ రావు, దిలీప్ రావు,ఈక బుచ్చం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,బాబుమాజీ ఎంపీటీసీ, రాజేశ్వర్ రావు రాజయ్య , బుచ్చయ్య, కిరణ్, రమేష్ ,పాల్గొన్నారు,

## ఘనంగా ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ జన్మదిన వేడుకలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 15 అక్షరం న్యూస్:** ఆర్జి-3 ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సందెల కుమార్ జన్మదిన వేడుకలను శనివారం ఆర్జి-3 లోని ఓసిపి2 లో పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని మరిన్ని ఉన్నతమైన పదవులు ఆశించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఆర్జీ 3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఓదేటి చంద్రశేఖర్,బత్తుల రమేష్, , సత్రం సమ్మయ్య, భద్ర రమేష్, , మండల రమేష్, దుండే రాజేందర్, పుట్టరాజయ్య, చంద్రశేఖర్,అజ్మీర్ శివకుమార్, సల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్ ఇన్స్పెక్టర్‌కి శుభాకాంక్షలు తెలిపిన కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్



**పెద్దపల్లి టౌన్ జూన్ 15 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి జిల్లా నూతన డ్రగ్ ఇన్స్పెక్టర్ గా నియమింపబడ్డ శ్రీ పి.శ్రవణ్ కుమార్ ని జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్ కార్యదర్శి రాజేందర్ కోశాధికారి సతీష్ అదనపు కార్యదర్శి నీలన్న,శ్రీను ఉపాధ్యక్షులు జగదీశ్వర్ శ్రీధర్ కార్యనిర్వహక కార్యదర్శులు స్వామి శ్రీధర్ కార్యవర్గసభ్యులు పాల్గొనడం జరిగినది.